నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023

WANAPARTHY

పేజీలు : 12
PAGES


## నామినేషన్ల జోరు

- ఆరో రోజు ఉమ్మడి జిల్లాలో 43 దాఖలు
- అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో ఎమ్మెల్యేల నామినేషన్

వివరాలు IVలో..

వనపర్తి జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాల జోష్ కొనసాగుతున్నది. ఇప్పటి వరకు 50కి పైగా అన్ని వర్గాలతో సమ్మేళనాలు నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రజలతో మమేకమవుతూ అన్ని కులాలు, మతాల వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గమంతా దిగ్విజయంగా నిర్వహిస్తూ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి.. అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. దీంతో బీఆర్ఎస్‌కు ప్రజలను మరింత చేరువ చేస్తున్నారు. అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వరుస కార్యక్రమాలతో గులాబీ పార్టీ దూసుకెళ్తుంటే.. ప్రతిపక్షాలు మాత్రం డీలా పడిపోయాయి.

-వనపర్తి, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)

# సమ్మేళనాల సంబురం

- అన్ని వర్గాలతో మంత్రి నిరంజన్‌రెడ్డి మమేకం
- ప్రభుత్వ పథకాలు వివరిస్తూ.. ప్రతిపక్షాలను విమర్శిస్తూ..
- నాయకులు, కార్యకర్తలకు ఆమాత్య దిశానిర్దేశం
- వనపర్తి గులాబీ శ్రేణుల్లో జోష్



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు



వనపర్తిలో వాల్మీకి ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన వాల్మీకులు (ఫైల్)

8

ఆదరించండి..

## భవిష్యత్‌కు భరోసా కల్పిస్తా..

- ప్రగతిలో వనపర్తిని ముందు వరుసలో నిలబెడతా..
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- మంత్రి సమక్షంలో 300 మంది బీఆర్ఎస్‌లో చేరిక
- వనపర్తిలో క్రిస్టియన్లతో మంత్రి ఆత్మీయ సమ్మేళనం

తల తెగిపడ్డా..

## బీజేపీతో జతకట్టం



కొత్తకోట పట్టణంలో నిర్వహించిన సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మహమూద్ అలీ, చిత్రంలో ఎమ్మెల్యే ఆల

- రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న కమలం పార్టీ
- కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడతాం.. బీఆర్ఎస్‌ను నమ్మితే బాగుపడతాం
- హోంశాఖ మంత్రి మహమూద్ అలీ
- కొత్తకోట, మక్తల్, పేటలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి

3

కొనుగోళ్లకు

## సన్నాహాలు

- ధాన్యం సేకరణకు రంగం సిద్ధం
- వనపర్తి జిల్లాలో 244 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదన
- ఏ-గ్రేడ్‌కు క్వింటా ధర రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183

వానకాలంలో పండిన ధాన్యం సేకరణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. వనపర్తి జిల్లాలో మొత్తం 244 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేసింది. కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టుకోవడానికి, అకాల వర్షం వస్తే తడిచిపోకుండా రక్షణ కోసం, సంచుల్లో నింపడానికి, తూర్పార బట్టేందుకు టార్ఫాలిన్లు, గో నెసంచులు, మిషన్లను అధికారులు అందుబాటులో ఉంచారు. తేమ 17 శాతం మించకుండా ఉంటే ఏ-గ్రేడ్‌గా నిర్ణయించి మద్దతు ధర క్వింటాకు రూ.2,203, సాధారణ రకానికి అయితే రూ.2,183 చొప్పున అందించనున్నారు.

- వనపర్తి, నవంబర్ 8



అంజనగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ (ఫైల్)